

భీమవరం ఉష్ణోగ్రతలు
గరిష్ఠం : 36.0
కనిష్ఠం : 27.0

కృష్ణబాబు ఇక లేరు



- అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస
- ఎన్‌టీఆర్ పిలుపుతో రాజకీయాల్లో ప్రవేశం
- కొవ్వూరు ఎమ్మెల్యేగా ఐదుసార్లు ఎన్నిక
- ఉమ్మడి పశ్చిమ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర.. భార్య మరణంతో ఇంటికే పరిమితం

7

కౌంటింగ్ ఏర్పాట్లు వేగవంతం

కలెక్టర్ సుమిత్ కుమార్



భీమవరం టౌన్, మే 21 : జిల్లాలో కౌంటింగ్ ఏర్పాట్లను వేగవంతం చేస్తున్నామని జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డికి వివరించారు. మంగళవారం వెలగపూడి సెక్రటేరియట్ నుంచి సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, జాతీయ ఉపాధి హామీ పథకం పనులు, వేసవిలో విద్యుత్ సరఫరా, కౌంటింగు ఏర్పాట్లు, తదితర అంశాలపై కలెక్టర్లతో సమీక్షించారు. వేసవిలో తాగునీటికి ఎటువంటి సమస్య తలెత్తకుండా చూడాలని, ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో నీటి సంరక్షణ పనులు, మంచినీటి చెరువుల డీసిల్టింగ్ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని అడిగిన ప్రతి ఒక్కరికి పని పనికల్పించాలన్నారు. కౌంటింగ్ దృష్ట్యా బాణసంచా తయారీ,రవాణా, వినియోగంపై నిషేధాజ్ఞలు ఉన్నాయని స్పష్టం చేశారు. డ్వామా పీడీ ప్రభాకర రావు, జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి నాగేశ్వర రావు, విద్యుత్ శాఖ ఈఈఫీర్ అహ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



భీమవరంలో తనిఖీలు చేస్తున్న పోలీసులు

జిల్లా అంతటా కార్డన్ సెర్చ్

భీమవరం క్రైం, మే 21 : సమస్యలు సృష్టించినా, ప్రేరేపించినా దానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల అన్నారు. ఎస్పీ ఆదేశాలతో జిల్లాలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రౌడీషీటర్లు, పాత కేసుల్లో నిందితులు, ట్రబుల్ మాంగర్స్, అనుమానితుల ఇళ్లల్లో విస్తృత సోదాలు నిర్వహించారు. సీఐలు, ఎస్ఐల ఆధ్వ ర్యంలో పోలీసులు పాత నేరస్తులు, ట్రబుల్ మంగర్స్ రౌడీషీటర్లు, అక్రమ మద్యం, నాటు సారా, గుట్కా కేసుల్లోని నిందితుల ఇళ్లల్లో, పశువుల పాకలు, గడ్డి వాముల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు.ఆయా గ్రామాలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో సభలు నిర్వహించి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ, ఆ తరువాత కూడా ప్రశాంతంగా జీవించాలని సూచనలు చేశారు.



ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారు హనుమంతుని అవతారంలో దర్శనమిచ్చారు..

7

నేడు చినవెంకన్న కల్యాణం





పందెం.. నీదా..నాదా !



కౌంటింగ్‌కు రోజులు దగ్గర పడేకొద్దీ అందరిలో ఉత్కంఠ పెరుగుతోంది. ఇదే సమయంలో బెట్టింగ్‌ల జోరు పెరిగింది. ఈ రాజకీయ పందేలు రకరకాలుగా సాగుతున్నాయి.. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా ఉన్నాయి.. ఉండిలో ఏకంగా భూములే బెట్టింగ్ కాస్తున్నారు..

- జోరుగా రాజకీయ బెట్టింగ్‌లు
- పందేలు పలు రకాలు
- ఉండిలో భూములు కాస్తున్న నాయకులు
- ఆ నియోజకవర్గంపైనే రూ.35 కోట్ల బెట్టింగ్
- తాడేపల్లిగూడెంలో ముందుకురాని పందెం రాయుళ్లు

భీమవరం, మే 21 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ఫలితాలు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. అభ్యర్థుల జాబితాలు జూన్ 4వ తేదీన తేలిపోనున్నాయి. ఫలితాల కోసం అంతా ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. మరోవైపు పందెం రాయుళ్ల జోరుగా బెట్టింగ్ కడుతున్నారు. జిల్లాలో ఉండి నియోజకవర్గంపై పెద్ద మొత్తంలో పందేలు సాగుతున్నాయి. కడప నుంచి కూడా ఇక్కడకు వచ్చి పందేలు కాస్తున్నారు. కూటమి నుంచి తెలుగుదేశం అభ్యర్థిగా ఉండి నియోజకవర్గంలో బరిలోకి దిగిన రఘురామ కృష్ణరాజుపై అంతా పందేలకు కాలు దువ్వుతున్నారు. ఆ ఒక్క నియోజకవర్గంలో దాదాపు రూ.35 కోట్ల మేర బెట్టింగ్ కాశారు. రఘు రామకృష్ణరాజుకు ఉండి నియోజకవర్గంలో 15 వేల ఓట్ల మెజారిటీ వస్తుందని ఒక వర్గం, రాదని మరో వర్గం కాలు దువ్వు తున్నాయి. తాజాగా కలవపూడిలో ఆసక్తికర పందెం సాగింది. భూములనే బెట్టింగ్‌లకు కాస్తున్నారు. రఘురామ విజయం సాధిస్తే ఎకరం భూమి ఇస్తారు. అదే ఓడిపోతే ఎదుటివారి నుంచి ఎకరన్నర భూమి తీసుకుంటారు. ఇలా పందాలలో భూముల ట్రేడింగ్ కూడా నడుస్తుంది. కౌంటింగ్ దగ్గర పడుతున్న కొద్దీ కూటమి వైపు పందాలు వెళుతున్నాయి. కూటమి నెగ్గుతుందంటూ బెట్టింగ్ రాయుళ్ళ మొగ్గు చూపుతున్నారు. తాజాగా రాష్ట్రంలో వైసీపీకి 75 సీట్లు రావంటూ పందెం రాయుళ్ల రంగంలోకి దిగారు. ఒకవేళ 75 సీట్లు వచ్చినట్లైయితే అధికమొత్తంలో సొమ్ములు చెల్లించాల్సి ఉంటుంది. వైసీపీపై పందేలు కాసిన వారు ఓడిపోతే లక్ష రూపాయలు ఇస్తారు. లేదంటే వారికి లక్షన్నర ముట్ట చెప్పాల్సి ఉంటుంది. ఇలా రాష్ట్రంలో స్థానాలపైనా కూటమి వైపే మొగ్గు కనిపిస్తుంది. జిల్లాలోనూ వైసీపీకి ఒక్క సీటు కూడా రాదంటూ బెట్టింగ్‌లు జరుగుతున్నాయి.

తాడేపల్లిగూడెంలో సైలెంట్

తాడేపల్లిగూడెంలో పందేలపై ఎవరూ ముందుకు రావడం లేదు.. అంతా సైలెంట్ అయిపోయారు.ఈ నియోజకవర్గంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి పందేల విషయంలో చేదు అనుభవం ఎదురవుతోంది. వైసీపీ అభ్యర్థి కొట్టు సత్యనారాయణ ఓడిపోతా రంటూ పందేలకు కాలు దువ్వుతున్నారు. గెలిస్తే ఒకటికి మూడు రెట్లు ఇస్తామంటూ పందెం రాయుళ్ల మీసం మెలేస్తున్నారు. అయినా సరే ఒక్కరు కూడా కొట్టు సత్యనారాయణపై బెట్టింగ్‌కు రావడం లేదు.

ఆచంటలో అంతంతే..!

ఆచంట: ఎన్నికలు వచ్చాయంటే ఆచంట నియోజకవర్గంలో పందెం రాయుళ్ల బెట్టింగ్‌లకు పరుగులు తీసేవారు. ఎన్నికల మరుసటి రోజు నుంచి లక్షల నుంచి కోట్ల రూపాయలు వరకు బెట్టింగ్‌లు జోరుగా జరుగుతూ ఉండేవి. కొన్ని ప్రాంతాల్లో బెట్టింగ్‌ల నిమిత్తం కౌంటర్‌లు కూడా ఏర్పాటు చేసేవారు. అయితే ఈసారి మాత్రం అటువంటి పరిస్థితి కనిపించడం లేదు. కూటమి అభ్యర్థులు గెలుస్తారంటూ బెట్టింగ్‌లు దిగుతున్నప్పటికీ ఎవరూ ముందుకు రావడం లేదు. దీంతో ఎక్కడ చూసినా స్వలంగానే బెట్టింగ్‌లు జరిగినట్లు సమాచారం. ఉభయ గోదావరి జిల్లాలో ఎవరికెన్ని సీట్లు వస్తాయి ? ఏ పార్టీ అభ్యర్థి గెలుస్తారు ? రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుంది ?అనే దానిపైనే పందాలు కాస్తున్నారు.

ఫత్తేపురం..పందేలకు మజా !



ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో ఫత్తేపురం రాజకీయ పందేలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోంది. పందేలు వేయడంలో ఫత్తేపురం గ్రామస్థులది అందవేసిన చెయ్యి. జిల్లావ్యాప్తంగా , రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల పందేలలో భాగంగా సీటు గెలుస్తుందని, మెజారిటీ వస్తుందని, మా పార్టీ ప్రభుత్వం ఏర్పతుందని పందేలు జరుగుతుంటే ఫత్తేపురంలో మాత్రం విభిన్నంగా పందేలు జరుగుతుంటాయి. ఈ ఎన్నికలలో ఫత్తేపురం గ్రామానికి చెందిన పత్సమట్ల ధర్మరాజు జనసేన పార్టీ తరుపున కూటమి అభ్యర్థిగా ఉంగుటూరు అసెంబ్లీ స్థానానికి పోటీపడడంతో పందేలు మరింత జోరుగా సాగుతున్నాయి.వైసీపీ అభ్యర్థి పుప్పాల శ్రీనివాసరావుది కూడా ఇదే మండలం భువ్వనపల్లి కావడంతో పందేల జోరు పెరిగింది. ప్రస్తుతం ఉంగుటూరు నియోజకవర్గం వ్యాప్తంగా కూటమి అభ్యర్థి పత్సమట్ల ధర్మరాజు గెలుపుపై 60 వేలు : 40 వేలు చొప్పున పందేలు జరిగాయి. ధర్మరాజుకు 30 వేల మెజారిటీ వస్తుందని అంత మెజారిటీ రాదని ప్రత్యర్థులు పందేలు వేస్తున్నారు. మరో వైపు ఓటింగ్ నమోదు సరళి ఆధారంగా గ్రామంలో కొత్త పందేలు తెరలేచాయి. ఫత్తేపురం గ్రామంలో 3009 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. గ్రామ ఫలితాలలో వైసీపీకి, జనసేన అభ్యర్థులకు ఎవరికి ఎక్కువ మెజారిటీ వస్తే ఆ మెజా రిటీ ప్రకారం ఒక్కో ఓటుకు 10 వేలు అవతల వారికి చెల్లించేలా ఒప్పందాలు జరిగాయని సమాచారం. ఈ లెక్కన గ్రామంలో ఎవరికైనా 500 మెజారిటీ వస్తే పందెం ప్రకారం 50 లక్షలు చెల్లించాలి. అదే 1000 ఓట్లు మెజారిటీ వస్తే కోటి రూపాయలు చెల్లించాల్సి వస్తుంది. ఇదీ ఫత్తేపురం పందేల మజా. అందుకే పందేలకు రారాజు ఫత్తేపురం అని ఈ ప్రాంతవాసులు అంటుంటారు.

- నిడమర్రు



నేటి నుంచి ఆరోగ్యశ్రీ సేవలు బంద్

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 100 ఆసుపత్రుల్లో సేవలు నిలుపుదల
- ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో నిర్ణయం
- ఆందోళనలో రోగులు

భీమవరంటౌన్, మే 21 : జిల్లాలో నేటి నుంచి ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిచిపోనున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో ఈనెల 22వ తేదీ నుంచి ఆరోగ్యశ్రీ వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ఇప్పటికే ప్రభుత్వానికి లేఖ ఇచ్చారు. ఈ నేపథ్యంలో బుధవారం నుంచి ప్రైవేటు ఆసుపత్రులలో సేవలు ఆగిపోతుండడంతో రోగులలో ఆందోళన పెరిగింది. పశ్చిమ గోదావరి జిల్లాలో 70 ప్రైవేటు ఆసుపత్రులు, ఏలూరు జిల్లాలో 31 ఆసుపత్రులు వివిధ రకాల వైద్య సేవలను ఆరోగ్యశ్రీ కింద అందిస్తున్నాయి. రాష్ట్ర ప్రైవేటు ఆసుపత్రుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు వీరంతా బుధవారం నుంచి వైద్య సేవలను నిలిపి వేయడానికి రంగం సిద్ధం చేశారు. ఇప్పటికే ఆసుపత్రిలో చేరిన వారికి ఆరోగ్యశ్రీ అనుమతి పొందిన వారికి యధావిధిగా సేవలు కొనసాగిస్తారు. బుధవారం నుంచి ఆరోగ్యశ్రీ రిజిస్ట్రేషన్ అప్రూవల్ పొందకుండా నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వం బిల్లులు మంజూరు చెయ్యకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నాయి. పశ్చిమ గోదావరి జిల్లాలో దాదాపు రూ.40 కోట్లు మేర బకాయిలు ఉన్నాయి. భీమవరం, తాడేపల్లిగూడెం, తణుకు, పాలకొల్లు, నరసాపురం పట్టణాల్లో 70 ఆసుపత్రులు ఆరోగ్యశ్రీలో వైద్యసేవలందిస్తున్నాయి. ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా బిల్లులు చెల్లించడం లేదు. పలు మార్లు రాష్ట్ర అసోసియేషన్ హెచ్చరికలు జారీ చేస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లువ్యవహరిస్తోంది. ఎన్నికల ముందైనా ప్రభుత్వం బిల్లులు మజూరు చేస్తుందని ఆశించారు. కాంట్రాక్టర్లకు సంక్షేమ పథకాలకు నిధులు విడుదల చేసింది. కానీ ఆరోగ్యశ్రీ ఆసుపత్రులుకు నిధులు మంజూరు చెయ్యలేదు.

తాళం వేసి వెళ్లారా.. ఇల్లు గుల్లే

- ఊరు వెళ్లేటప్పుడు పక్కింటివారికి, పోలీసులకు తెలియజేయండి..



భీమవరం క్రైం, మే 21 : వేసవి కాలం..పిల్లలకు సెలవులు ఇచ్చారని ఇళ్లకు తాళాలు వేసి ఊరు వెళ్తాన్నారా ! జాగ్రత్త.. అదే దొంగలకు మంచి సమయం. ఊరు నుంచి వచ్చేలోపు తాళాలు బద్దలు కొట్టి ఇళ్లు దోచేస్తారు. ఊళ్లకు వెళ్లేవారు చాలా మంది విలువైన బంగారు, వెండి వస్తువులతో పాటు నగదు కూడా ఇంట్లో ఉంచి వెళుతూ ఉంటారు. దొంగతనాలపై అవగాహన కల్పించేందుకు పోలీసులు కృషి చేస్తున్నప్పటికీ చాలా మంది మారడం లేదు. అదే దొంగలకు అనువుగా మారుతోంది. సుమారు మూడు సంవత్సరాల క్రితం రాష్ట్ర పోలీస్ ఉన్నత అధికారులు ఆదేశాలతో ప్రతీ జిల్లాల్లో మాదిరిగా పశ్చిమ గోదావరి జిల్లాలో కూడా ఎల్‌హెచ్‌ఎమ్ఎస్ (లాక్డ్ హౌస్ మోనటరింగ్ సిస్టమ్)ప్రారంభించారు. ఎవరైనా ఊరు వెళ్లేటప్పుడు సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో తెలియపరిస్తే వారు వెళ్లి ఇళ్లకు ఎల్‌హెచ్‌ఎమ్ఎస్ సిస్టమ్‌ను అమర్చుతారు. ఎవరైనా దొంగలు పడితే ఆ సిస్టమ్ ద్వారా పోలీసులకు తెలుస్తుంది. వెంటనే వెళ్లి దొంగలకు పట్టుకుంటారు. కానీ ఎవరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోకపోవడంతో దొంగతనాలు పెరిగిపోతున్నాయి.

చోరీలతో భయం..భయం..

వీరవాసరం మండలంలో ఆరు నెలల క్రితం తాళం వేసిన ఇంట్లోకి దొంగలు చొరబడి భారీగా బంగారం దోచుకెళ్లారు. నర్సాపురంలో రెండు నెలల క్రితం దొంగలు పడి భారీగా బంగారం, నగదు దోచుకెళ్లారు. గత నెలలో ఆకివీడు పట్టణంలో రాత్రిపూట దొంగలు పడి బంగారం, వెండి వస్తువులు దోచుకెళ్లారు. భీమవరం బలుసుమూడిలో గతేడాది ఇద్దరు వృద్ధ దంపతులు రాత్రి పూట ఇంట్లో నిద్రిస్తూ ఉండగానే బంగారం, నగదు దోచుకెళ్లారు.

ఎండా..వాన

రోజుకో రకంగా వాతావరణం



ఆకివీడులో మధ్యాహ్నం కురుస్తున్న వర్షం

ఆకివీడు , మే 21: వాతావరణం దోబూచులాడుతున్నది. ఒకరోజు వర్షం మరొక రోజు ఎండతో ప్రజలను అల్లాడిస్తున్నది. మంగళవారం పగలు ఎండ వేడి, ఉక్కబోతతో భగభగలాడింది. ఆకివీడులోరోడ్లమీదకు ప్రజలు ఎవరూ రాకపోవడంతో వర్తకులు దుకాణాలు మూసుకుని ఇళ్లకు వెళ్లిపోయారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఒక్కసారిగా కొంచెం సేపు వర్షం పడింది. తర్వాత మళ్లీ ఎండ మండడంతో ఉక్కపోతతో జనం ఇళ్లలో ఉండలేక బయటకు పరుగులు తీశారు. చెరువు గట్లు, చెట్ల నీడకు చేరుకున్నారు. కొంచెంసేపు ఎండ, కొద్దిసేపు వర్షంతో ఆక్వా రైతులు కూడా ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే భారీ పెట్టుబడులు పెట్టి ఉన్నామని రొయ్యకు ధర కూడా లేకపోవడంతో ఏం చేయాలో తెలియని పరిస్థితి నెలకొన్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆచంట : ఇటీవల వాతావరణం రోజుకో రకంగా ఉంటున్నది. రెండు రోజులుగా వాన, ఎండలతో ఉంటుండగా మంగళవారం మాత్రం ఎండ దంచికొట్టింది. ఉదయం నుంచి సూర్యుడు తన ప్రతాపాన్ని ప్రదర్శించడంతోపాటు వేడిగాలులు, ఉక్కబోత ఎక్కువగా ఉండటంతో ప్రజలు అల్లాడిపోయారు.కొంతసేపు మబ్బులు కొంత సేపు వేడిగాలులతో ప్రజలు అలసిపోతున్నారు.

పాలకొల్లు అర్బన్: రోహిణీ కార్తె ప్రవేశించక ముందే మంగళవారం భానుడు తన ప్రతాపాన్ని చూపించాడు.ఈనెల 25వ తేదీ నుంచి రోహిణి కార్తె ప్రవేశిస్తుండటంతో ఎండ మరింత ఉంటుందని ప్రజలు ఆందోళనలు చెందుతున్నారు. మంగళ వారం 40 డిగ్రీల కన్నా అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.ఉదయం 10 గంటల నుంచి వేడి గాలులు వీయడంతో పాలకొల్లులో ప్రధాన రహదారులన్నీ నిర్మా నుష్యంగా మారాయి.దీనికితోడు విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

గణపవరం : ఎండతీవ్రతతో అల్లాడుతున్న ప్రజలకు మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు కురిసిన భారీ వర్షానికి ఉపశమనం పొందారు. అరగంట పాటు కురిసిన వర్షానికి వాతావరణం చల్లబడింది.





గణపవరం మండలం సరిపల్లెలో వర్షం.. నిర్మానుష్యంగా పాలుకొల్లులో ఒక వీధి



ఆకివీడులో ఉదయం ఎండకు ఇలా..

ఇంటర్ పరీక్షలకు ప్రత్యేక బస్సులు

భీమవరం టౌన్, మే 21 : ఈ నెల 24వ తేదీ నుంచి జూన్ ఒకటో తేదీ వరకు జరిగే ఇంటర్మీడియేట్ సప్లమెంటరీ పరీక్షలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు పశ్చిమ గోదావరి జిల్లా ప్రజారవాణా అధికారి ఎ.వీరయ్య చౌదరి మంగళవారం తెలిపారు. తాడేపల్లిగూడెం డిపోకు చెందిన సర్వీసును మాధవరం నుంచి తాడేపల్లిగూడెం వరకు ఉదయం 7.20కు, మధ్యాహ్నం 1.20కు రెండు బస్సు సర్వీసులు నడుపుతామన్నారు. నరసాపురం డిపోకు చెందిన సర్వీసును యలమంచిలి నుంచి పాలకొల్లు వరకు నడుపుతామన్నారు. ఇది యలమంచిలిలో ఉదయం 8 గంటలకు, మధ్యాహ్నం ఒంటి గంటకు బయలుదేరుతుందని వివరించారు. భీమవరం డిపో సర్వీసు కాళ్ల, ఏటూరుపాడు, దుంపగడప వరకు రెండు బస్సులు నడుపుతామని వీరయ్య చౌదరి చెప్పారు. కాళ్లలో ఉదయం 7.20కు మధ్యాహ్నం 12 గంటలకు, ఏలూరుపాడులో ఉదయం 7.40కు, మధ్యాహ్నం ఒంటి గంటకు సర్వీసులు నడుపుతామన్నారు. నరసాపురం డిపో సర్వీసు ఎల్బీచర్ల నుంచి నరసాపురం వరకు ఉదయం 8 గంటలకు, మధ్యాహ్నం 12.30కు, మొగల్తూరు నుంచి నరసాపురం వరకు అరగంటకు ఒక సర్వీసు, తణుకు డిపో నుంచి పాలకోడేరు నుంచి భీమవరం వరకు ప్రతి అరగంటకు, తాడేపల్లిగూడెం నుంచి ఆచంటకు 40 నిమిషాలకు, భీమవరం డిపో నుంచి పెనుమంట్ర నుంచి వీరవాసరానికి 20 నిమిషాలకు ఒక సర్వీసు నడిపేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. విద్యార్థులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కృష్ణబాబు ఇక లేరు

- అనారోగ్యంతో చికిత్స పొందుతూ కన్నుమూత.. నేడు దొమ్మేరులో అంత్యక్రియలు
- ఎన్టీఆర్ పిలుపుతో రాజకీయాల్లో ప్రవేశం.. ఐదుసార్లు కొవ్వూరు ఎమ్మెల్యేగా ఎన్నిక



గతేడాది పుట్టిన రోజు వేడుకల్లో కేక్ కట్ చేస్తూ కృష్ణబాబు





మాజీ ముఖ్యమంత్రులు వైఎస్ రాజశేఖరరెడ్డి, చంద్రబాబులతో కృష్ణబాబు

కొవ్వూరు, మే 21 : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా రాజకీయాల్లో నాలుగు దశాబ్దాలపాటు కింగ్‌మేకర్‌గా వ్యవహరించిన కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే ప్రముఖ పారిశ్రామికవేత్త, దొమ్మేరు జమిందారు పెండ్యాల వెంకట కృష్ణారావు(కృష్ణబాబు)ఇక లేరు. ఆయన వయసు 71 ఏళ్లు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం 11 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆయనకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. భార్య నాగమణి కొన్నేళ్ల క్రితమే మరణించారు. అప్పటి నుంచి ఇంటికే పరిమితమయ్యారు.

కృష్ణబాబు ప్రస్థానం

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ పిలుపుతో కృష్ణబాబు 1982లో రాజకీయాల్లోకి ప్రవేశించారు. 1983, 1985, 1989, 1994, 2004 సంవత్సరాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో మాత్రం ఓటమి పాలయ్యారు. సుమారు 23 ఏళ్లపాటు ఎమ్మెల్యేగా సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం కొనసాగించారు. అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజా నాయకుడిగా పేరు పొందారు. నిజాయితీతో, నిస్వార్థంగా ప్రజాసేవ చేయడం వల్ల ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో తిరుగులేని నేతగా ఎదిగారు. కొవ్వూరుతోపాటు, పోలవరం, గోపాలపురం, చింతలపూడి, తణుకు నియోజకవర్గ అభ్యర్థుల గెలుపులో కీలక పాత్ర పోషించేవారు. ఉమ్మడి పశ్చిమలో అన్ని నియోజకవర్గాల్లోను అభిమానులను, అనుచరగణాన్ని కలిగి ఉన్నారు. నాలుగు దశాబ్దాలపాటు జిల్లా రాజకీయాలను శాసించారు. మెట్ట ప్రాంతంలోని నాయకులు, కార్యకర్తలు ఆయన మాట జవదాటేవారు కాదు. జిల్లా పరిషత్, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ల ఎంపికలోనూ కీలకపాత్ర పోషించేవారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజనతో కొవ్వూరు ఎస్సీ రిజర్వు కావడంతో ఆయన పోటీకి దూరమయ్యారు. 2012 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉన్నారు. ప్రస్తుతం వైసీపీ కేంద్రపాలక మండలి సభ్యులుగా కొనసాగుతున్నారు.

ది ఆంధ్రా సుగర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు పెండ్యాల శ్రీరామచంద్ర వెంకటకృష్ణరంగారావు, అచ్చాయమ్మ దంపతులకు కృష్ణబాబు మూడో సంతానంగా 1953 మే 31న జన్మించారు. ముళ్ళపూడి హరిశ్చంద్రప్రసాద్‌కు సోదరి కుమారుడు. బోళ్ల బుల్లిరామయ్యకు బావమరిది. ది ఆంధ్రా సుగర్స్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల నరేంద్రనాథ్ చౌదరి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పెండ్యాల అచ్యుతరామయ్య(అచ్చిబాబు)లకు సోదరుడు. కృష్ణబాబుకు ఇద్దరు కుమారులు వెంకట్రాయుడు, రవిబాబు (ఎం.డి విభాస్ పాలిమర్స్), కుమార్తె అర్చన ఉన్నారు. కుమారులు పారిశ్రామికవేత్తలు కాగా, కుమార్తె గృహిణి, అల్లుడు ఎస్.రాజీవ్‌కృష్ణ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా ఉన్నారు.

నేడు అంత్యక్రియలు

కృష్ణబాబు భౌతికకాయాన్ని హైదరాబాద్ నుంచి కొవ్వూరు మండలం దొమ్మేరులోని వారి నివాసానికి తీసుకువస్తున్నారు. బుధవారం మధ్యాహ్నం దొమ్మేరులో అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

కృష్ణబాబు మరణం తీరనిలోటు

కృష్ణబాబు మరణం జిల్లావాసులకు తీరని లోటని కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ ద్విసభ్య కమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణారావు, జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి అన్నారు. 'ప్రజలకు ఏ ఆపద వచ్చినా ఆయన వెంటనే స్పందించేవారు. ఆయన హయాంలోనే నియోజకవర్గంలో పంపింగ్ స్కీమ్ ఏర్పాటు చేసి, రైతులకు సాగునీరందించారు. 2003 గోదావరి పుష్కరాలకు కొవ్వూరు పట్టణాన్ని అభివృద్ధి చేశారు. అచ్చాయమ్మ కాలనీలో పేదలకు ఇళ్లస్థలాలు అందించారు' అని కొనియాడారు. కృష్ణబాబు మృతికి సంతాపంగా బుధవారం నియోజకవర్గంలో వ్యాపారులు, పారిశ్రామికవేత్తలంతా సంతాప దినంగా పాటించాలని కోరారు. సంతాపం తెలిపిన వారిలో కొవ్వూరు మునిసిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి, రాజేష్, ఏఎంసీ మాజీ చైర్మన్ బండి పట్టాభి రామారావు, ఇమ్మణ్ణి వీర శంకరం, పేరిచర్ల బోసురాజు, కేవీకే రంగారావు, పెనుమాక జయరాజు, పిక్కి నాగేంద్ర సంతాపం తెలిపారు.

ఎనిమిది రైళ్లు రద్దు 11 దారి మళ్లింపు

ఏలూరు, తాడేపల్లిగూడెం ప్రయాణికులకు తప్పని తిప్పలు

ఏలూరు క్రైం, మే 20 : దక్షిణమధ్య రైల్వే విజయవాడ డివిజన్ పరిధిలో ట్రాఫిక్ మెయింటినెన్స్ పనులు జరుగుతున్న దృష్ట్యా ఎనిమిది రైళ్లను రద్దు చేయగా, మరో ఎనిమిది రైళ్లు రామవరప్పాడు-విజయవాడ మధ్యలో రద్దు చేశారు. మరో 11 రైళ్లను దారి మళ్లించినట్లు సౌత్ సెంట్రల్ రైల్వే విజయవాడ డివిజన్ అధికారులు తెలిపారు. ఏలూరు, తాగేపల్లిగూడెం రైల్వే స్టేషన్లలో ఆగాల్సిన రైళ్లు విజయవాడ నుంచి గుడివాడ, భీమవరం టౌన్, నిడదవోలు మీదుగా రాకపోకలు సాగించనున్నాయి. ఏలూరు, తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్లలో రైళ్లు ఎక్కడానికి ఇప్పటికే రిజర్వేషన్లు చేయించుకున్న వారి భీమవరం లేదా విజయవాడ వెళ్లి ఆ రైళ్లను ఎక్కాల్సిన పరిస్థితి తప్పనిసరి అయింది.

రద్దయిన రైళ్లు

07977	బిట్రగుంట	విజయవాడ	మే 27 నుంచి జూన్ 23 వరకూ
07978	విజయవాడ	బిట్రగుంట	మే 27 నుంచి జూన్ 23 వరకూ
17243	గుంటూరు	రాయగడ్డ	మే 27 నుంచి జూన్ 23 వరకూ
17244	రాయగడ్డ	గుంటూరు	మే 28 నుంచి జూన్ 24 వరకూ
17267	కాకినాడ పోర్టు	విశాఖపట్టణం	మే 27 నుంచి జూన్ 23 వరకూ
17268	విశాఖపట్టణం	కాకినాడ పోర్టు	మే 27 నుంచి జూన్ 23 వరకూ

17237 బిట్రగుంట - చెన్నై సెంట్రల్, 17238 చెన్నై సెంట్రల్ - బిట్రగుంట ఈ రెండు రైళ్లను మే 27 నుంచి జూన్ 31 వరకూ జూన్ 3 నుంచి 7 వరకూ, జూన్ 10 నుంచి 14 వరకూ, జూన్ 17 నుంచి 21 వరకూ రద్దు చేశారు.

దారి మళ్లించిన రైళ్లు

ఏలూరు - తాడేపల్లిగూడెం మీదుగా వెళ్లే రైళ్లను విజయవాడ, గుడివాడ, భీమవరం టౌన్, నిడదవోలు మీదుగా దారి మళ్లించారు.

రైలు నెం.	నుంచి వరకు	దారి మళ్లించిన తేదీలు
22643	యర్నాకుళం జంక్షన్ - పాట్నా	మే 27 నుంచి జూన్ 3 వరకూ, జూన్ 10, 17 తేదీలలో
12756	భావనగర్- కాకినాడ పోర్టు	జూన్ 1, 8, 15, 22 తేదీలలో
12509	ఎస్ఎంవీటీ బెంగళూరు - గౌహతి	మే 29, 31, జూన్ 5, 7, 12, 14, 19, 21 తేదీలలో
11019	ముంబై - భువనేశ్వర్ (కొణార్క్)	మే 27, 29, 31, జూన్ 1, 3, 5, 7, 8, 10, 12, 14, 15, 17, 19, 21, 22 తేదీలలో
13351	దన్‌బాద్ - ఆలెపి	మే 27 నుంచి జూన్ 23 వరకూ
18111	టాటా నగర్- యశ్వంత్‌పూర్	మే 30, జూన్ 6, 13, 20 తేదీలలో
12376	జాసిడ్ జంక్షన్ - తాంబ్రం	మే 29, జూన్ 5, 12, 19 తేదీలలో
22837	హతాయ్ - యర్నాకుళం జంక్షన్	మే 27, జూన్ 3, 10, 17 తేదీలలో
18637	హతాయ్ - ఎస్ఎంవీటీ బెంగళూరు	జూన్ 1, 8, 15, 22 తేదీలలో
12835	హతాయ్ - ఎస్ఎంవీటీ బెంగళూరు	మే 28, జూన్ 2, 4, 9, 11, 16, 18, 23 తేదీలలో
12889	టాటానగర్ - ఎస్ఎంవీటీ బెంగళూరు	మే 31, జూన్ 7, 14, 21 తేదీలలో

ఏపీఈఏపీ సెట్ ప్రశాంతం

భీమవరం ఎడ్యుకేషన్/ఏలూరు రూరల్/తాడేపల్లిగూడెం రూరల్, మే 21 : ఏపీఈఏపీ సెట్ ఇంజనీరింగ్ పరీక్ష భీమవరంలోని ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో మంగళవారం 350 మంది విద్యార్థులకు 337 మంది పరీక్ష రాశారు. విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ పరీక్షా కేంద్రంలో 198కి 189 మంది, డీఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో 300 మందికి 296 మంది, నర్సాపురం స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల పరీక్ష కేంద్రంలో 312 మంది విద్యార్థులకు 309 మంది పరీక్షకు హాజరయ్యారు. ఏలూరులోని సీఆర్‌సీఆర్ ఇంజనీరింగ్, రామచంద్రా ఇంజనీరింగ్, సిద్ధార్థ ఫెస్ట్ కళాశాలలో ఏపీఈఏపీ సెట్ ఇంజనీరింగ్ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఉదయం సెషన్‌లో 478కి గాను 465 మంది హాజరుకాగా, 13 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం సెషన్‌లో 480 మంది విద్యార్థులకు 463 మంది పరీక్ష రాయగా, 17 మంది గైర్హాజరయ్యారు. తాడేపల్లిగూడెం శశి ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న ఎంసెట్ పరీక్షలకు 400 మంది విద్యార్థులకు గాను 386 మంది పరీక్ష రాయగా, పెద తాడేపల్లి వాసవీ ఇంజనీరింగ్ కళాశాలలో 498 మంది విద్యార్థులకు గాను 487 మంది పరీక్ష రాశారు.

ఉత్తమ ప్రదర్శనగా 'క్షేత్రం'

ముగిసిన కళారంజని జాతీయ స్థాయి నాటిక పోటీలు

భీమవరం అర్బన్, మే 21: కళారంజని జాతీయ స్థాయిలో నిర్వహించిన నాటిక పోటీల్లో ఆరాధన ఆర్ట్స్ గుంటూరు వారి 'క్షేత్రం' నాటిక ఉత్తమ ప్రదర్శనగా ఎంపికైంది. మూడు రోజుల పాటు భీమవరం శ్రీసోమేశ్వర జనార్థనస్వామి వారి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన కళారంజని జాతీయ స్థాయి నాటిక పోటీల ఫలితాలను కళారంజని నాటక ఆకాడమి నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ వారి 'రాత' నాటిక ద్వితీయ ప్రదర్శనగా, నటీనటుల సమాఖ్య పాలకొల్లు వారి 'అనూహ్యం' నాటిక తృతీయ ప్రదర్శనంగా నిలిచిందన్నారు. జ్యూరి ప్రదర్శనగా 'నాలోన నీవే', ఉత్తమ రచన శిల్ప ఆకురాతి, ఉత్తమ దర్శకత్వం కత్తుల రామమోహన్‌రావు, ఉత్తమ నటుడు మనోహర్ పాత్రధారి జీవీ మనోహర్ (క్షేత్రం), ఉత్తమ నటి సరిత (అమృతహస్తం), ఉత్తమ ప్రతి నాయకుడు కావూరి సత్యనారాయణ (అమృత హస్తం), ఉత్తమ హాస్యనటుడు కేఎస్ ప్రకాశరావు (మట్టి పరిమళం), ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్ట్ ఎంవీ రాజర్షి (అనూహ్యం) ఉత్తమ క్యారెక్టర్ నటి జ్యోతి రాణి (మలిసంధ్య), ఉత్తమ రంగాలంకరణ శ్రీధర్ రాము, (నాలోన నీవే) ఉత్తమ సంగీతం సురభీనాగరాజు (రాత నాటిక), జ్యూరి బహుమతి డేవిడ్ రాజు (మట్టి పరిమళం)లకు అందజేశారు. గుణ నిర్ణేతలుగా గంటా రామ్మోహనరావు, మామిడిపల్లి సత్యనారాయణ, అల్లురామకృష్ణ వ్యవహరించారు. కళారంజని అధ్యక్ష, కార్యదర్శులు నల్లవెంకట కృష్ణ నాగేశ్వరరావు, జవ్వాది దశరధి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మెంటే పూర్ణచంద్రారావు, ఎం.సీతారాం ప్రసాదు పాల్గొన్నారు.



ఉత్తమ ప్రదర్శన 'క్షేత్రం' నాటికకు బహుమతి అందజేస్తున్న నిర్వాహకులు

నకిలీ డ్రింకుల తయారీ కేంద్రంపై దాడి



నకిలీ డ్రింకులను స్వాధీనం చేసుకున్న అధికారులు

ఏలూరు క్రైం, మే 21 : ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ మార్గంలో నకిలీ డ్రింకులను తయారు చేస్తున్న ఒక స్థావరంపై జిల్లా విజిలెన్సు అధికారులు దాడి చేశారు. జిల్లా విజిలెన్సు ఎస్పీ కరణం కుమార్‌కు అందిన సమాచారంతో జిల్లా విజిలెన్స్ డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ యూజే విల్సన్, ఫుడ్‌సేఫ్టీ అధికారి రామరాజు, తూనికలు కొలతల అధికారి ప్రశాం త్ వారి సిబ్బందితో మండవల్లి మండలం లోకుమూడి గ్రామంలో కాగిత రామకృష్ణ నిర్వహిస్తున్న కూల్ డ్రింక్ తయారీ స్థావరంపై మంగళవారం దాడి చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఎసెన్స్‌లను ఉపయోగించి డ్రింక్స్ తయారు చేస్తున్నాడని, గడువు తీరిన పానీయాలు అక్కడ ఉన్నట్లుగా గుర్తించారు. అతనిపై కేసు నమోదు చేసి డ్రింకులను సీజ్ చేశారు.

మద్యం బాటిళ్లు ధ్వంసం

భీమడోలు, మే 21 : అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్న భీమడోలు ఎస్ఈబీ అధికారులు మంగళవారం స్థానిక కార్యాలయం ఎదుట వాటిని ధ్వంసం చేశారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ జేడీ ఆధ్వర్యంలో ఏప్రిల్, మే 14 వరకూ స్వాధీనం చేసుకున్న 67 కేసుల మద్యం, 1,063 బాటిళ్లు, 219.78 లీటర్ల సారా, మొత్తం 20 కేసులకు సంబంధించి 268 లీటర్ల సారాను, కాలంచెల్లిన 432 బీరు బాటిళ్లను కార్యాలయం ముందు ధ్వంసం చేసినట్లు భీమడోలు ఎస్ఈబీ ఇన్‌స్పెక్టర్ గిరిజా సత్యకుమారి తెలిపారు. స్థానిక కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ అరెస్ట్

టి.నరసాపురం, మే 21 : సారా విక్రయిస్తున్న మహిళను అరెస్టు చేసినట్లు ఎస్ఐ డి.దుర్గామ హేశ్వరరావు తెలిపారు. టి.నరసాపురం పంచాయతీలోని గండిగూడెంలో సారా విక్రయిస్తున్నారనే సమాచారంతో మంగళవారం తన సిబ్బందితో దాడిచేసి మహిళను అరెస్టు చేసి ఆమె వద్ద నుంచి 20 లీటర్లు సారా స్వాధీనం చేసుకుని చింతలపూడి కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ దుర్గామహేశ్వరరావు తెలిపారు.

రాడ్లు, కర్రలతో దాడి..

ముదినేపల్లి, మే 21 : ముదినేపల్లి మండలం ఊటుకూరు గ్రామంలో గూడవల్లి శ్రీనుబాబు ఇంటిపై కొందరు దాడి చేసి అతనిని తీవ్రంగా గాయపర్చారు. పోలీసుల కథనం ప్రకారం ఆ గ్రామంలో ఈ నెల 19వ తేదీ రాత్రి జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ఇరు వర్గాల మధ్య గొడవ జరిగి కొట్లాటకు దారి తీసింది. గొడవను పెద్దలు సర్దుబాటు చేసినప్పటికీ సోమవారం అర్ధరాత్రి శ్రీను బాబు ఇంటిపై సురేష్, చైతన్య, మరి కొందరు రాడ్లు, కర్రల తో దాడి చేసి అతనితోపాటు అతని సోదరులు శివాజీ, శ్రీనివాసరావును తీవ్రంగా గాయపర్చారు. వారిని వెంటనే గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా, మెరుగైన చికిత్స కోసం బందరు తరలించారు. ఆస్పత్రి నుంచి అందిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి ఏఎస్ఐ పద్మజ దర్యాప్తు చేస్తున్నారు.

నేత్ర పర్వం.. శ్రీవారి ఎదుర్కోలు ఉత్సవం

ద్వారకాతిరుమల, మే 21: బ్రహ్మాండ నాయకుని దివ్యబ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగిన ఎదుర్కోలు ఉత్సవాన్ని మంగళవారం రాత్రి అర్చకులు, పండితులు, అధికారులు, భక్తులతో వేడుకగా నిర్వహించారు. ఇందుకు స్వామివారి నిత్యకల్యాణ మంటపం వేదికైంది. ఆద్యంతం ఉల్లాసంగా ఉత్సాహంగా జరిగిన ఈ ఉత్సవం చూపరులకు నేత్రపర్వమైంది. స్వామివారి కల్యాణానికి ముందు రోజున ఈ ఎదుర్కోలు ఉత్సవాన్ని నిర్వహించడం సంప్రదా య బద్ధమైంది. ఈ వేడుకకు బ్రహ్మోత్సవాల్లో అధిక ప్రాధాన్యత ఉంది, శ్రీవారి ఆలయ ఆవర ణలో వెండి శేషవాహనంపై ఉభయ దేవేరులతో స్వామిని ఉంచి ప్రత్యేక పుష్పాలం కరణ చేశారు. అనంతరం అట్టహాసంగా నిత్యకల్యాణ వేదిక వద్దకు తెచ్చారు. అనంతరం హారతులిచ్చి అర్చ కులు ఎదుర్కోలు ఉత్సవాన్ని ప్రారంభించారు. మంటపంలో అర్చకులు, అధికారులు, పండితులు, భక్తులు రెండు జట్లుగా విడిపోయి ఒక జట్టు స్వామివారి గుణగణాలను, ఆయన విశిష్టతను కొనియాడారు. రెండో జట్టు అమ్మ వార్ల గుణగణాలను, వారి కీర్తిని తెలియజేశారు. వివాహం జరిగే ముందు రోజు వధూవరుల తరపు బంధువులు శుభలేఖను పఠించేందుకు జరిపే కార్యక్రమమే ఎదుర్కోలుగా పండితులు చెబుతున్నారు. వెండి శేషవాహనంపై ఉభయదేవేరులతో కొలువుతీరిన చినవెంకన్న క్షేత్రపురవీధుల్లో ఊరేగారు.



ఎదుర్కోలు ఉత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

నేడు స్వామి వారి కల్యాణం

ద్వారకాతిరుమ లేశుని దివ్య కల్యాణ మహోత్సవానికి దేవ స్థానం సర్వం సిద్ధం చేసింది. చినవెంకన్న కల్యాణాన్ని అంగ రంగ వైభవంగా జరిపేందుకు అనివేటి మంటపంలో ఏర్పాటు చేసిన కల్యాణ మంటపాన్ని సిబ్బంది ముస్తాబు చేస్తున్నారు. పూల అలంకరణ పనులు మంగళవారం రాత్రికి పూర్తవుతాయని ఆలయ ఈఓ వేంద్ర త్రినాధరావు తెలిపారు.



కల్యాణమహోత్సవానికి సిద్ధమవుతున్న వేదిక



తిరువీధి సేవకు వెళ్తున్న శ్రీవారు, అమ్మవార్లు

హనుమద్వాహనంపై శ్రీవారు

శ్రీవారు హనుమద్వాహనాన్ని అధిష్ఠించి మంగళవారం ఉదయం తిరువీధుల్లో ఊరేగారు. చిన్న తిరుమలేశుని వైశాఖమాస దివ్య బ్రహ్మోత్సవాలలో నిత్యం వేద మంత్రోచ్ఛరణలతో శేషాచల పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరిం చుకున్నాయి. దనుర్బాణాలను ధరించి రామావతారంలో కొలువుతీరిన శ్రీవారు హనుమంత వాహనంపై తిరు వీధుల్లో ఊరేగారు. శ్రీవారి హనుమద్వాహన సేవ నాటి రామరాజ్య వైభవాన్ని పుర వీధుల్లో సాక్షాత్కరిం పజేసింది. దారి పొడవునా భక్తులు స్వామి, అమ్మవార్లకు హారతులు పట్టారు. శ్రీరామలక్ష్మణ సమేత హనుమాన్ అలంకరణలో శ్రీవారు మంగళవారం భక్తులను అను గ్రహించారు. బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల్లో భాగంగా శ్రీవారు రోజుకో అలంకారంలో భక్తులకు కనువిందు చేస్తున్నారు. ఈ క్రమంలో లక్ష్మణ సమేతంగా హనుమంతుని భుజస్కందాలపై ఆశీనులైనట్లున్న స్వామివారిని పలువురు భక్తులు దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

క్రైం కార్నర్

రైలు పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం

ఏలూరు క్రైం, మే 21 : రైలు పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం ఉందని ఏలూరు రైల్వే ఎస్ఐ డి.నరసింహారావుకు మంగళవారం సమాచారం అందడంతో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఏలూరు జ్యూట్ మిల్లు సమీపంలోని రైల్వే బ్రిడ్జి కింద సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు ఉన్న వ్యక్తి మృత దేహం ఉన్నట్లు గుర్తించారు. మృతుడు 5.4 అడుగుల ఎత్తు, ఛామన ఛాయ శరీరం, మాసిన గడ్డంతో ఉన్నాడు. ఆకుపచ్చ రంగు పొట్టి చేతుల టీ షర్టు, నీలం రంగు జీన్ ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతుడు రైలు నుంచి జారి పడ్డాడా, పట్టాలు దాటుతుండగా మృతి చెందాడా.. మరే ఇతర కారణంతో మృతి ఉంటాడా అనే కోణంలో రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని వివరాలు తెలిసిన వారు ఎస్ఐ డి.నరసింహారావు సెల్ నెంబర్ 95020 97672కు సమాచారం అందించాలని కోరారు.

యువకుడి అనుమానాస్పద మృతి

పెనుమంట్ర, మే 23 : ఓ యువకుడు వరి కోసిన చేలో నిర్జీవంగా కనిపించడంతో అనుమాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెనుమంట్ర ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు. భట్లమగుటూరుకు చెందిన పొలమూరి శివ కుమార్(22) ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడని, ఖాళీసమయంలో కూలీ పని చేసుకుని జీవిస్తున్నాడని తెలిపారు. ఇంటికి ఆలస్యంగా వస్తుండడంతో తండ్రి జీవరత్నం మందలించడంతో పురుగు మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

పాముకాటుతో మహిళకి అస్వస్థత

పోలవరం, మే 21 : పాముకాటుతో మహిళా వ్యవసాయ కూలి అస్వస్థతకు గురైన సంఘటన ఎల్లండీపేటలో మంగళవారం జరిగింది. వివరాల్లోకి వెళితే తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం హుకుంపేట గ్రామానికి చెందిన మొల్ల అన్నవరం అనే వ్యవసాయ కూలి ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం కొవ్వాడ గ్రామంలో పొగాకు కోత పనికి వెళ్లింది. పని చేస్తున్న క్రమంలో పొలంలో పాముకాటు వేయడంతో తీవ్ర అస్వస్థతకు గురైంది. తోటి కూలీలు ఆమెను ఎల్లండీపేట ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి తరలించగా మెరుగైన చికిత్స కోసం ఆమెను పోలవరం ప్రభుత్వ సామాజిక వైద్య ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

అగ్ని ప్రమాదంలో రూ.2 లక్షల ఆస్తి నష్టం

పెంటపాడు, మే 21: షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగడంతో ఇల్లు అగ్ని ప్రమాదానికి గురైన సంఘటన మంగళవారం అలంపురంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన గువ్వే బాలయ్యకు చెందిన ఇంట్లో ఏసీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగి ఇంట్లో ఉన్న సామగ్రి మొత్తం అగ్నికి ఆహుతైంది. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న తాడేపల్లిగూడెం అగ్నిమాపక అధికారి రామారావు నేతృత్వంలో సిబ్బంది మంటలను అదుపుచేశారు. ప్రమాదంలో రెండు లక్షల రూపాయల వరకు ఆస్తి నష్టం సంభవించినట్లు అగ్నిమాపక అధికారి రామారావు తెలిపారు. గ్రామ వీఆర్వో శాంతి బాధితుల నుంచి వివరాలు నమోదు చేసుకున్నారు.

గోవధకు పాల్పడితే కఠిన చర్యలు

భీమవరం క్రైం, మే 21 : జంతువుల అక్రమ రవాణా, గోవధకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల హెచ్చరించారు. హైకోర్టు ఉత్తర్వుల మేరకు రాష్ట డీజీపీ ఆదేశాలతో పశ్చిమ గోదావరి జిల్లాలో పశు సంరక్షణకు పోలీస్ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. జంతు సంరక్షణకు సంబంధించి జిల్లా ప్రత్యేక పర్యవేక్షకులుగా దిశా డీఎస్పీ ఎస్.మురళీకృష్ణ వ్యవహరించనున్నారని ఎస్పీ డాక్టర్ అజిత వేజెండ్ల తెలిపారు. జంతు హింస, రవాణాకు సంబంధించి ప్రజలు నుంచి వచ్చే ఫిర్యాదులు, సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

సాధారణ బడ్జెట్‌కు ఆమోదం



సమావేశమైన కౌన్సిల్ సభ్యులు

ఆకివీడు, మే 21: నగర పంచాయతీ కార్యాలయంలో మంగళవారం కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. సాధారణ నిధులు, జీత భత్యాలు ఖాతాలకు సంబంధించి ప్రారంభ నిల్వతో ఆదాయం మొత్తం రూ.3,70,70,564, వ్యయం ముగింపు నిల్వ మొత్తం రూ.3,41,78,83 అయిందని కమిషనర్ కృష్ణమోహన్ తెలిపారు. పట్టణంలో తాగునీటి సమస్య, బోర్డింగ్ పన్నులు వసూలు చేయాలంటూ కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసుకెళ్ళారు. కార్యక్రమంలో చైర్మన్ జామి హైమావతి, వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, విప్ పడాల శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి అమ్మవార్ల జాతర

ఉండి, మే 21:అమ్మవార్ల జాతరకు అన్ని గ్రామాల నుంచి ప్రజలు, భక్తులు విజయవంతం చేయాలని దేవస్థానం కమిటి చైర్మన్ పెన్మెత్స రమేష్‌రాజు, వైస్ చైర్మన్ గొట్టుముక్కల శ్రీనివాసరాజు అన్నారు. మంగళవారం మహదేవపట్నంలోని అమ్మవార్ల ఉత్సవాల ఏర్పాట్లు గురించి వారు మాట్లాడారు. ఈనెల 22వ నుంచి 26 వరకు కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

సంస్కరణలకు పెద్ద పీట వేసిన రాజీవ్ గాంధీ



పాలకొల్లులో రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

పాలకొల్లు అర్బన్, మే 21 : పేద ప్రజల అభ్యున్నతికి పలు సంస్కరణలు తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు యడ్ల శివాజీ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి నిర్వహించిన కార్యక్రమానికి పట్టణ అధ్యక్షుడు శివాజీ అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ బొమ్మల సెంటర్, గజలక్ష్మీ సెంటర్లలోని రాజీవ్ గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త కొలుకులూరి అర్జునరావు, పార్టీ నాయకులు బోణం వెంకట్రావు, వర్ధనపు కాసు, బొలిశెట్టి భాను ప్రకాష్, యలమర్తి మోహన్‌రావు, ఎం గోపాల కృష్ణ, డాక్టర్ వై నామగిరి, జి హనుమంతు పాల్గొన్నారు.

భీమవరం అర్బన్: దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన పార్టీ కాంగ్రెసు పార్టీ అని, దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసింది భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ అని భీమవరం కాంగ్రెసు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంకెం సీతారామ్ అన్నారు. రాజీవ్‌గాంధీ వర్ధంతి పురస్కరించుకుని భీమవరం కాంగ్రెసు పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

ఉపాధి పనులు కేటాయించాలి



నిరసన తెలుపుతున్న ఉపాధి కూలీలు

పెంటపాడు, మే 21: ప్రత్తిపాడులో కూలీలకు పూర్తిస్థాయిలో ఉపాధి పనులు కేటాయించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కండెల్లి సోమరాజు డిమాండ్ చేశారు. మంగళవారం గ్రామంలోని ఉపాధి కూలీలతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సోమరాజు మాట్లాడుతూ ప్రత్తిపాడు గ్రామాన్ని తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో కలుపుతారంటూ చేసిన ప్రతిపాదన వల్ల మూడేళ్లుగా గ్రామంలో ఉపాధి కూలీలకు పనులు నిలిపివేశారని, ఇప్పుడు పునఃప్రారంభించారని వీటిని ఆపకుండా కొనసాగించాలన్నారు. కోమల శ్రీనివాస్, వీర్ల రమణయ్య, తాడేపల్లి శ్రీనివాస్, వీర్ల శివనాగు తదితరులు పాల్గొన్నారు.

రేపు ట్రస్టు ఆసుపత్రికి ప్రత్యేక వైద్యులు

పెంటపాడు , మే 21: అలంపురం ట్రస్టు ఆసుపత్రికి ఈ నెల 23న రాజానగరం ఆసుపత్రి నుంచి ప్రత్యేక వైద్య నిపుణులు వస్తున్నట్టు ట్రస్టు ఛైర్మన్ కొలనువాడ పెదకృష్ణంరాజు తెలిపారు. జనరల్ మెడిసిన్, క్యాన్సర్, స్త్రీల సంబంధ వ్యాధులు, చిన్నపిల్లలు, గుండె సంబంధ వైద్య నిపుణులు ఉచితంగా వైద్య సేవలు అందిస్తారన్నారు. అవసరమైన వారికి అన్ని రకాల రక్త పరీక్షలతో పాటు, ఈసీజీ, టూడీ ఎకో, అల్ట్రా సౌండ్ పరీక్షలు ఉచితంగా చేస్తారని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఎస్‌ఎన్ డిగ్రీ, పీజీ కళాశాలకు అదనపు సీట్లు

భీమవరం ఎడ్యుకేషన్, మే 21 : డాక్టర్ సీఎస్‌ఎన్ కళాశాలకు ఏఐసీటీఈ వారు ఎంసీఏ విభాగంలో అదనంగా 60 సీట్లు, ఎంబీసీ విభాగంలో 60 సీట్లు మంజూరు చేశారని కళాశాల ప్రిన్సిపాల్ నకుమళ్ళ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం నాడు సీఎస్ఎన్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డా.చీడే సత్యనారాయణ మాట్లాడారు. డిగ్రీ విభాగంలో బీఎస్సీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, బీఎస్సీ ఫిషరీస్ కోర్సులను కొత్తగా ఈ సంవత్సరం ప్రారంభించామన్నారు. అలాగే ఈసంవత్సరం కళాశాల ప్రాంగణ ఎంపికలలో 104 మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు.



శిక్షణకు వెళ్ళే విద్యార్థులతో టీబీఆర్ చైర్మన్ భోగేశ్వరరావు, ఆస్కార్‌దాస్

శిక్షణలో మెరుగైన ఫలితాలు సాధించాలి

పెంటపాడు, మే 21: విద్యార్థులు శిక్షణలో మెరుగైన ఫలితాలు సాధించాలని టీబీఆర్ సంస్థ అధినేత తనుబుద్ధి భోగేశ్వరరావు, విశ్రాంత గ్రూప్ కెప్టెన్ ఆస్కార్‌దాస్ అన్నారు. అలంపురం టీబీఆర్ సైనిక్ స్కూల్లో చదువుతున్న 42 మంది ఎన్‌సీసీ విద్యార్థులు మంగళవారం ప్రత్యేక శిక్షణ కోసం పెదవేగి వెళ్తుండంతో విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ప్రత్యేక వ్యాయామం, గన్‌షూట్ తదితర అంశాలపై శిక్షణ ఉంటుందన్నారు. చేసే పనిపై క్రమశిక్షణ, ఏకాగ్రత చూపాలని, అప్పుడే మెరుగైన ఫలితాలు సాధించవచ్చునన్నారు. కరస్పాండెంట్ పద్మావతి, డైరెక్టర్ రవికిరణ్, ఏవో నాగరాజు, ప్రిన్సిపాల్ బాలమురళి, హెచ్ఎం కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాధనం వృథా..

తుప్పుపట్టి మూలకు చేరిన చెత్త రిక్షాలు

అత్తిలి, మే 21: అత్తిలి మేజర్ గ్రామ పంచాయతీలో చెత్తను తరలించే చెత్త రిక్షాలు మూలపడి తుప్పుపడుతున్నాయి. మూడేళ్ల క్రితం ప్రభుత్వం వార్డులలో చెత్తను సేకరించి సంపద కేంద్రాలకు తరలించేందుకు వీటిని పంచాయతీ కార్మికులకు అందజేసింది. అయితే వాటిని వినియోగించుకోకుండా మూల పడేసినా అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. లక్షల విలువ చేసే చెత్త రిక్షాలు ఇలా తుప్పుపడుతుంటే పంచాయతీ అధికారులు, పాలకులు పట్టించుకోరా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా వాటిని వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు.





మూలకు చేరిన చెత్త రిక్షాలు

అష్టభుజ లక్ష్మీనారాయణ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

పాలకొల్లు అర్బన్, మే 21 : స్థానిక శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామివారి బ్రహ్మోత్సవాలను అత్యంత వేడుకగా ప్రారంభించారు. ఆలయ మేనేజర్ పిటి గోవిందరావు మాట్లాడుతూ స్వామివారికి ప్రతీ రోజు ప్రత్యేక పూజలు, వివిధ రకాల వాహనాలపై గ్రామోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. బ్రహ్మోత్సవాలు 9 రోజులు స్వామివారి ఆలయంలో ఉదయం వేళల్లో రేపాక సుధారాణి వీణాగాత్ర కచేరి చేయనున్నట్టు తెలిపారు.

దైవారాధనలోనే సంతృప్తి



మోషేన్‌రాజును ఆశీర్వదిస్తున్న వేద పండితులు

భీమవరం టౌన్, మే 21 : దైవరాధనలోనే సంతృప్తి ఉందని శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అన్నారు. భీమవరం డీఎన్నార్ కళాశాల క్రీడా మైదానంలో జరుగుతున్న అతిరాత్ర మహోత్సవంలో భాగంగా చండీయాగం, రుద్రాభిషేకం, చండి పారా యణం, లక్ష్మి గణపతి మూలమంత్ర జపం, వేద పారాయణం నిర్వహించారు. మోషేన్ రాజు మాట్లాడుతూ మనిషి జీవించి ఉన్నంతకాలం చేసిన మంచి పనులే ధ రిత్రిపై నిలిచిపోతాయని అన్నారు. యజ్ఞ కర్త జంధ్యాల శ్రీనివాస సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ 33 కోట్ల దేవతలకు హవిర్భాగాలు ఇవ్వాలంటే మానవ మాత్రులైన మనకు సాధ్యం కాదని, ఇటువంటి యజ్ఞం ద్వారా సాధ్యమని అన్నారు. చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు, నడింపల్లి బంగారాజు, నరహరిశెట్టి కృష్ణ పాల్గొన్నారు.

మెరక ప్రాంతాల్లో కూరగాయల సాగు

నరసాపురం రూరల్, మే 21: మండలంలోని మెరక ప్రాంతాల్లో దాళ్వా పూర్తయిన తరువాత రైతులు కూరగాయాల సాగు చేయాలని ఏవో డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. ఎల్‌బిచర్ల, తూర్పుతాళ్ళు, మోడీ తదితర ప్రాంతాల్లో కూరగాయాల సాగు చేసుకోవచ్చున్నారు.

సబ్ చానల్స్‌ను ఆధునీకరించాలి

నరసాపురం రూరల్, మే 21: మండలంలోని ప్రధాన పంట కాల్వల్లో తూడు, డెక్క పేరుకుపోయాయి. మొగల్తూరు ప్రధాన పంట కాల్వతో పాటు దానికి సబ్ చానల్స్‌గా ఉన్న శేషావతారం, వేములదీవి ఛానల్, రామన్నపాలెం ఛానల్, జున్నూరు కాల్వల్లో డెక్క పేరుకుపోయింది. ప్రస్తుతం వేసవికావడం, కాల్వలకు నీరు కట్టేయడంతో ఇరిగేషన్ అధికారులు స్పందించి కాల్వలను ఆధునీకరించాలని తీర ప్రాంత రైతులు డిమాండ్ చేస్తున్నారు.

జోరుగా ఉపాధి పనులు

నరసాపురం రూరల్; మే 21: మండలంలోని పలు గ్రామాల్లో జోరుగా ఉపాధి పనులు జరుగుతున్నాయి. 28 గ్రామాల్లో 3200 మంది కార్మికులు వివిధ పనులు చేపడుతున్నారన్నారు. చెరువుల పూడిక, మట్టి పనులు, బోదెలు తవ్వకం వంటి పనులు చేపడుతున్నారు. వేములదీవి, తూర్పుతాళ్ళు, మోడీ, చామకూరిపాలెం, పసలదీవి, మల్లవరం, కొప్పర్రు, లక్ష్మణేశ్వరం గ్రామాల్లోని కార్మికులు పెద్ద సంఖ్యలో పని చేస్తున్నారు.

విద్యార్థినికి అభినందన

భీమవరం అర్బన్, మే 21: ప్రతి విద్యార్థి కష్టపడి చదివితే తాము అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని జిల్లా ట్రెజరీ అధికారి ఎ.గణేష్, జిల్లా ఎండోమెంట్ అధికారి సుబ్బారావు అన్నారు. మారుతీనగర్ వాగర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మారుతీ నగర్ పార్కులో పదోవ తరగతిలో 594 మార్కులు, పాలిసెట్‌లో స్టేట్ 14వ ర్యాంకు, ఏపీఆర్జేసీ సెట్‌లో స్టేట్ 4వ ర్యాంకులను సాధించిన తిరుమల స్కూల్ విద్యార్థిని గోపిశెట్టి మునిషాకు సత్కార కార్యక్రమం నిర్వహించారు. మునిషాను అభినందిస్తు వాకర్స్ అసోషియేషన్ సభ్యులు దొంగ రాజేంద్ర కుమార్ రూ.5000, పావిరాల రామ్మోహన్‌రావు, జీవి ప్రసాదు క్యాష్ బహుమతులను అందించారు.

జానీ మాస్టర్‌పై తప్పుడు ప్రచారం తగదు

భీమవరం టౌన్, మే 21 : జనసేన పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ ఉపాధ్యక్షుడు జానీ మాస్టర్ పైన వైసీపీ నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చెయ్యటాన్ని ఆపార్టీ ప్రచార కార్యదర్శి వబిలిశెట్టి రామకృష్ణ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తంచేశారు. శనివారం సాయంత్రం కాంటినెంటల్ హాస్పిటల్‌లో అనారోగ్యంతో ఉన్న ఆయన స్నేహితులను పరామర్శించడాని వెళ్ళారని అన్నారు. ఆదివారం సాయంత్రం జానీ మాస్టర్ డైరెక్టర్స్ డే ఫంక్షన్‌లో ఆయన అబ్బాయితో కలిసి పాల్గొన్నారని తెలిపారు. తప్పుడు ప్రచారాన్ని తమ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ తరుపున ఖండిస్తున్నామని, జానీ మాస్టర్ పైన నిందలు వేసిన వారిపై పరువు నష్టం దావా వేస్తామని ఆయన హెచ్చరించారు.

బాణసంచా విక్రయాలు ఆపండి: సీఐ

తాడేపల్లిగూడెం రూరల్, మే 21: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల్లో గెలుపొందిన పార్టీలకు ఊరేగింపులు నిషేధించినందున బాణసంచా అమ్మకాలు నిలుపుదల చేయాలని పట్టణ సీఐ నాగరాజు సూచించారు. తాడేపల్లిగూడెం పట్టణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం బాణాసంచా దుకాణదారులతో ఆయన సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

అగస్త్యేశ్వరస్వామి గ్రామోత్సవం

పోడూరు, మే 21: పెనుమదంలో రెండు రోజులు నుంచి శ్రీఅగస్త్యేశ్వరస్వామి ఉమాబాల త్రిపుర సుందరీదేవి కళ్యాణోత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. కల్యాణోత్సవంలో భాగంగా సర్వవాహనంలో స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించారు. ఈవో పిల్లి సూర్యనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఈనెల 22న ఆలయ ప్రాంగణంలో అఖండ అన్నసమారాధన నిర్వహిస్తున్నట్లు ఈవో తెలిపారు.

సోమాలమ్మకు ప్రత్యేక పూజలు



పాలకోడేరు, మే 21: పాలకోడేరు శివారులో శ్రీసోమాలమ్మ జాతర పురస్కరించుకుని మంగళవారం ఆలయం వద్ద అఖండ అన్నసమారాధన నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకటశివరామరాజు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధనలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

విడిగా పెట్రోల్, డీజిల్ అమ్మితే చర్యలు

గణపవరం, మే 21 : పెట్రోల్ బంకుల్లో వాహనాలకు కాకుండా విడిగా పెట్రోల్, డీజిల్ అమ్మితే చర్యలు తప్పవని ఎస్సై ఎం.వెంకటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ మేరకు గణపవరం మండల గ్రామాల్లోని పెట్రోల్ బంకులకు నోటీసులు ఇచ్చామన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు అమలులో ఉన్నందున బాటిల్, క్యాన్లలో పెట్రోల్ పోయ వద్దన్నారు. పెట్రోల్ బంకుల్లో కాకుండా బయట పాన్ షాపుల్లోనూ, ఇతర దుకాణాల్లో పెట్రోల్ విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

మొగళ్ళులో నీటి ఎద్దడి నివారించాలి: శివ

పాలకోడేరు, మే 21: మొగళ్ళు గ్రామంలో సాగునీరు, తాగునీరు ఎద్దడి పరిష్కరించే విధంగా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని ఉండి మాజీ ఎమ్మెల్యే వే టుకూరి వెంకట శివరామరాజు అన్నారు. మొగళ్ళు శివారు రేలంగి ఛానల్‌ను మాజీ ఎమ్మెల్యే శివరామరాజు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ ఈ రేలంగి ఛానల్ అత్తిలి కాల్వ నుంచి రావడంతో ఈ ప్రాంతానికి వచ్చేసరికి కాల్వలో తూడు, చెత్తా, చెదారంతో పాటు కర్రనాచు పెరిగిపోవడం వలన నీరందని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ఐదు సంవత్సరాల్లో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవడం వలన రైతులతో పాటు స్థానిక ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కున్నారని అన్నారు. ఇప్పటికే ఈ కాల్వలను బాగుచేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళానని అన్నారు. ఈయన వెంట మాజీ ఎంపీటీసీ శివరామరాజు, గుల్లిపల్లి సత్యనారాయణ, మామిడిశెట్టి మూర్తినందన, సాయి, మహంకాళి, గురుడి రవి పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన తరగతులు

పాలకోడేరు, మే 21: పాలకోడేరు శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా మంగళవారం విద్యార్థులకు చెస్‌పోటీలు నిర్వహించారు. దీని ముందు విద్యార్థులకు మేథస్సును పెంపొందించే విధంగా వారికి విద్యను చెప్పటంతో పాటు ఆటల పోటీలను ఏర్పాటు చేసినట్లు గ్రంథాలయ అధికారి బాలరాజు తెలిపారు.

స్పర్శ లేని మచ్చలను అశ్రద్ధ చేయవద్దు

పాలకొల్లు రూరల్, మే 21 : శరీరంపై రాగి రంగులో మచ్చలు ఉన్నా, స్పర్శ లేకున్నా అశ్రద్ధ చేయకుండా వైద్యులకు చూపించుకోవాలని లంకలకోడేరు పీహెచ్‌సీ డాక్టర్ అడ్డాల ప్రతాప్ కుమార్ తెలిపారు. గవరపేటలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్ కుమార్ మాట్లాడారు. ఈసందర్భంగా డీపీఎంవో జక్కంపూడి రాం ప్రసాద్ మచ్చలను పరీక్షించారు. ఈవిధమైన తిమ్మిరితో కూడిన మచ్చలు శరీరంపై ఎక్కడైనా వచ్చే అవకాశం ఉందన్నారు. బాక్టీరియా పెరిగే కొద్ది నరాలపై దాడి చేసి వికలాంగులుగా మారుస్తుందని రాం ప్రసాద్ తెలిపారు. కాబట్టి ఈమచ్చలను అశ్రద్ధ చేయరాదని ఎండిటి మందులతో వ్యాధి పూర్తిగా నయం అవటమే కాకుండా వైకల్యం కలగకుండా నివారించుకోవచ్చునని అన్నారు. ప్రతి ఒక్కరు తమ శరీరంపై మచ్చలు కొత్తగా వస్తే పరిశీలన చేసుకోవాలన్నారు. వ్యాధి తీవ్రతను బట్టి 6 నెలలు కానీ, 12 నెలలు కానీ మందులు వాడి నివారణ పొందవచ్చునని అన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, ఏఎన్‌ఎం కనక దుర్గ, హెల్త్ అసిస్టెంట్ ప్రశాద్, ఆశాలు పాల్గొన్నారు.

కృష్ణబాబు మృతికి సంతాపం

ఇరగవరం, మే 21 : కొవ్వూరు మాజీ ఎమ్మెల్యే పెండ్యాల వెంకట కృష్ణారావు (కృష్ణబాబు) మృతికి తణుకు మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొమ్మేరు జమిందారీ కుటుంబానికి చెందిన ఆయన మెట్ట ప్రాంత ప్రజలకు సుపరిచితుడన్నారు. టీడీపీ నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఘనత ఆయనదేనన్నారు. కృష్ణబాబు కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ముళ్ళపూడి వెంకట కృష్ణారావు, దొమ్మేటి వెంకట సుధాకర్, పరిమి వెంకన్నబాబు, కలగర వెంకటకృష్ణ, మంత్రిరావు వెంకటరత్నం, బసవ రామకృష్ణ, తాతపూడి మారుతీరావు, ఒమ్మి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో 81.86 శాతం పోలింగ్

తాడేపల్లిగూడెం అర్బన్, మే 21: తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో మొత్తం 2,14,985 మంది ఓటర్లు ఉండగా సార్వత్రిక ఎన్నికలలో 1,75,990 మంది తమ ఓటు వినియోగించుకున్నారు. పోలింగ్ శాతం 81.86 నమోదయ్యింది. మొత్తం 209 పోలింగ్ బూత్‌లలో ఓటింగ్ నిర్వహించారు. బూత్‌ల వారీగా పోలింగ్ సరళిని పరిశీలిస్తే..

బూత్ నంబరు	గ్రామం పేరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం	బూత్ నంబరు	గ్రామం పేరు	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	పోలింగ్ శాతం
72	ప్రత్తిపాడు	1131	1033	91.34	141	కడకట్ల	1412	921	65.23
73	కాగులంపాడు	1115	983	88.16	142	"	1335	1073	80.33
74	"	625	545	87.20	143	"	1386	894	64.50
75	ప్రత్తిపాడు	855	735	85.96	144	"	1352	920	68.05
76	ప్రత్తిపాడు	676	552	81.66	145	పడాల	1141	1012	88.69
77	జువ్వలపాలెం	1332	1114	83.63	146	"	999	897	89.79
78	జువ్వలపాలెం	1233	974	78.99	147	యాగర్లపల్లి	1295	1001	73.30
79	తాడేపల్లిగూడెం	729	619	84.91	148	"	1294	926	71.56
80	తాడేపల్లిగూడెం	619	465	75.12	149	"	1035	809	78.16
81	తాడేపల్లిగూడెం	840	580	69.05	150	"	1176	860	73.13
82	తాడేపల్లిగూడెం	811	530	65.35	151	తాళ్ళ ముదునూరుపాడు	1164	838	71.99
83	తాడేపల్లిగూడెం	720	466	64.72	152	"	1219	885	72.60
84	తాడేపల్లిగూడెం	1296	866	66.82	153	"	1423	1105	77.60
85	తాడేపల్లిగూడెం	1355	895	66.05	154	"	1277	959	75.10
86	"	1180	860	72.88	155	దర్శిపర్రు	1144	1033	90.33
87	"	1181	875	74.09	156	"	1179	1062	90.08
88	"	1045	722	69.09	157	"	949	851	89.67
89	"	1319	1152	82.34	158	బిళ్ళగుంట	350	322	92.00
90	"	1461	1069	73.17	159	వల్లూరుపల్లి	970	892	91.96
91	"	1482	1097	74.02	160	"	1007	946	93.94
92	"	1364	785	57.55	161	రాచర్ల	989	869	87.87
93	"	1167	866	74.21	162	"	1025	866	84.49
94	"	1289	847	65.71	163	అలంపురం	1241	1072	86.38
95	"	1273	842	66.14	164	"	1049	919	87.61
96	"	1065	897	84.23	165	"	1110	987	88.92
97	"	1379	1050	76.14	166	"	1129	1008	89.28
98	"	1345	1078	80.15	167	రావిపాడు	1243	1141	91.79
99	"	947	745	78.6	168	"	832	757	90.99
100	"	1159	881	76.01	169	"	721	653	90.57
101	"	1399	1061	75.86	170	జొడపాడు	928	860	92.67
102	"	1247	914	73.30	171	పెంటపాడు	864	658	76.16
103	"	750	639	85.20	172	"	819	606	73.99
104	"	903	681	75.42	173	"	902	726	80.49
105	"	1204	877	72.84	174	"	999	789	78.98
106	"	1387	1013	73.04	175	"	819	713	87.06
107	"	1237	924	74.70	176	"	810	593	73.21
108	"	1238	828	66.88	177	"	1079	857	79.43
109	"	1390	836	60.14	178	"	1128	797	70.66
110	"	1064	762	71.62	179	"	597	446	74.71
111	"	838	593	70.76	180	"	1072	794	74.07
112	"	850	564	78.12	181	"	1021	866	84.82
113	"	1046	802	76.67	182	జట్లపాలెం	1095	968	88.40
114	"	1401	1064	75.95	183	"	1028	920	89.49
115	"	1366	956	69.99	184	మౌంజీపాడు	1271	1157	91.03
116	"	1117	858	76.81	185	ఉమామహేశ్వరం	922	838	90.89
117	"	1281	963	75.18	186	యానాలపల్లి	1003	920	91.72
118	"	1366	967	70.79	187	పడమరవిప్పర్రు	719	624	86.79
119	"	1153	823	71.38	188	"	649	540	83.20
120	"	1109	889	80.16	189	"	690	654	94.78
121	"	902	628	69.62	190	"	799	712	89.11
122	"	1193	891	74.69	191	"	751	633	84.29
123	"	1145	858	74.93	192	"	851	748	87.90
124	"	1041	765	73.49	193	పరిమెళ్ళ	1145	1012	88.38
125	"	753	558	74.10	194	"	936	840	89.74
126	"	781	574	73.50	195	కే.పెంటపాడు	824	720	87.38
127	"	469	369	78.68	196	"	1033	893	86.45
128	"	1455	1009	69.35	197	"	1162	992	85.33
129	"	1430	869	60.77	198	ఆకుతీగపాడు	1384	1210	87.43
130	"	1466	1031	70.73	199	రావికుంట	327	287	87.77
131	"	1402	985	70.26	200	ముదునూరు	900	825	91.67
132	"	1235	994	80.49	201	"	880	779	88.52
133	"	1271	918	72.23	202	" అరుంధతిపేట	186	173	93.01
134	"	997	745	74.72	203	చింతపల్లి	1124	899	79.98
135	"	420	363	86.43	204	కోరుమిల్లి	1177	1020	86.66
136	"	1337	1052	78.67	205	బి.కొండేపాడు	1185	1060	89.45
137	కడకట్ల	1402	949	67.69	206	"	972	841	86.52
138	"	1231	961	78.07	207	మీనవల్లూరు	1058	937	88.56
139	"	1302	1049	80.57	208	"	1052	940	89.35
140	"	1356	986	72.71	209	రామచంద్రపురం	1241	1070	81.86

కౌంటింగ్‌కు ఏర్పాట్లు: ఆర్వో స్వామి నాయుడు

ఆచంట, మే 21: వచ్చే నెల 4వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి. స్వామి నాయుడు తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంట్‌కు సంబంధించి 14 టేబుల్స్ ఉంటాయని అవి కాకుండా 4 టేబుల్స్ పోస్టల్‌బ్యాలెట్‌కు సంబంధించినవి అసెంబ్లీ కౌంటింగ్ హాలులో ఉంటాయని తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్లు కోసం ఫారం 18 ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని దరఖాస్తులు చేసుకున్న వారికి మాత్రమే వారికి కేటాయించిన టేబుల్స్‌కు అనుమతి ఉంటుందన్నారు. మొత్తం 14 రౌండ్‌లలో లెక్కింపు జరుగుతుందని కౌంటింగ్‌కు సంబంధించి 18 మంది ఏజెంట్లు అనుమతి ఉంటుందన్నారు. ఉదయం 7 గంటల లోపే కౌంటింగ్ హాలుకు హాజరు కావాలన్నారు. మొదటి కౌంటింగ్ పోస్టల్‌బ్యాలెట్‌తో మొదలుపెడతారని పోస్టల్ బ్యాలెట్ తరువాత 14 టేబుల్స్ పోలింగ్ స్టేషన్‌లు వారీగా లెక్కింపుకు పంపడం జరుగుతుందన్నారు. హాలులోకి మొబైల్ ఫోన్స్ అనుమతి లేదని సీసీ కెమెరాల నిఘాలో మొత్తం ప్రక్రియ జరుగుతుందన్నారు. ఒక్కొక్క రౌండ్‌లో ఏ అభ్యర్థికి ఎన్ని ఓట్లు వచ్చాయనే వివరాలు కౌంటింగ్‌కేంద్రంలో ఏర్పాటు చేసిన బోర్డు పై సిబ్బంది రాస్తారని తెలిపారు.



ఎమ్మెల్యే రామానాయుడును కలిసి అభినందనలు తెలుపుతున్న కూటమి నాయకులు

బాధ్యత పెరిగింది : ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు టౌన్, మే 21: 'పాలకొల్లు నియోజకవర్గం నుంచి ప్రజలు మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తుండడం నా అదృష్టమని, ఈసారి నా బాధ్యత మరింత పెరిగింది' అని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన కార్యాలయంలో మంగళవారం రోజంతా నియోజకవర్గంలోని ఆయాగ్రామాల నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, అభిమానులు ప్రజలు పెద్దఎత్తున వచ్చి ఆయనను మర్యాద పూర్వకంగా కలుస్తున్నారు. మూడోసారి గెలుపు మీదే నంటూ ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నిమ్మల మాట్లాడుతూ తన గెలుపు కోసం అహర్నిశలూ కష్టపడి పనిచేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు నుంచి వచ్చిన సమస్యలను ఆయన ఆలకిస్తూ సమస్యల పరిష్కారానికి నాది హామీ అంటూ భరోసా కల్పిస్తున్నారు.

'అనూహ్యం' నాటిక బృందానికి అభినందనలు

పాలకొల్లు, మే 21 : పాలకొల్లు నటీనట సమాఖ్య ఆధ్వర్యంలో భీమవరం కళారంజనీ నాటక పరిషత్‌లో ప్రదర్శించిన 'అనూహ్యం' నాటిక ఉత్తమ తృతీయ ప్రదర్శనగా ఎంపిక కావడంపై పలువురు నాటిక బృందాన్ని అభినందించారు. ఉత్తమ తృతీయ ప్రదర్శనతో పాటు ఉత్తమ దర్శకుడిగా కత్తుల రామమోహన్‌రావు, ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా ఎంవీ రాజర్షికి బహుమతులు లభించాయి. నాటిక రచయిత తాళాబత్తుల వెంకటేశ్వరరావు, నిర్వాహణ గుడాల హరిబాబు నిర్వహించారు. నాటిక నటులను, సాంకేతిక నిపుణులను పట్టణ కళాకారులు, కళా సంస్థల ప్రతినిధులు మేడికొండ శ్రీనివాస చౌదరి, వంగా నరసింహారావు, ఎంవాసు, కేవీ కృష్ణవర్మ, జక్కంపూడి కుమార్, పి.రామమోహన్, మేడికొండ రాందాసు, ఎ.మురళీ, జి.ముత్యాలనాయుడు తదితరులు అభినందించారు.